Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ సోమవారం 04.11.2024

## మాజీ సర్పంచుల నిరసనకు మద్దతుగాఎమ్మెల్యేలు

తెలంగాణవీణ, హైదరాబాద్

బలవంతంగా డీసీఎం వ్యానులో ఎక్కించి, తరలిస్తున్న మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి రోడ్డుపైన హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సంజయ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు..



## హైదరాబాద్ లో నిలిచిన మెట్రో రైళ్లు..





తెలంగాణవీణ, హైదరాబాద్

హైదరాబాద్ లో సోమవారం ఉదయం మెట్రో రైళ్లు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. సాంకేతిక లోపం కారణంగా రైళ్లు నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 30 నిమిషాలుగా మెట్రో రైళ్లు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఉదయం పూట ఆఫీసులకు వెళ్లేందుకు మెట్రో ఎక్కిన ఉద్యోగులు ఈ పరిణామంతో అవస్థ పడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ – రాయదుర్గం, ఎల్బీనగర్– మియాపూర్ రూట్లలో పరుగులు తీసే మెట్రో రైళ్లు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు మెట్రో అధికారులు తెలిపారు.



# నిబంధనలు నిల్.. నిర్మాణాలు ఫుల్..


* యథేచ్ఛగా వెలుస్తున్న నిర్మాణాలు..
* పట్టించుకోని అధికారులు...
* ఫామ్ హౌజ్ నిర్మాణాలకు అనుమతులెక్కడ... ?
* ప్రభుత్వ ఖజనాకు భారీ గండి...
* అధికార పార్టీ ముసుగులో అక్రమ నిర్మాణాలు...



బండ్లగూడలో అధికారులు కూల్చివేతలు చేపట్టినా... యథేచ్ఛగా వెలసిన షెట్లర్లు

తెలంగాణవీణ, కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇందుకు మున్సిపల్ పరిధిలో వెలుస్తున్న భారీ షెడ్ల నిర్మాణాలు, ఏలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న ఫామ్ హౌస్ లే నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోన్నారు. అక్రమ నిర్మాణాల పట్ల ఉక్కు పాదం మోపుతామన్న అధికారులు కొన్ని నిర్మాణాలపై మాత్రమే చర్యలు చేపడుతూ మరికొన్ని వాటిపై చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారీ తీస్తోంది. నిబంధనలు అందరికి ఒకేలా వర్తించడం లేదు. అధికార పార్టీకి చెందిన వారు విచ్చల విడిగా చేపడుతున్నా నిర్మాణాలకు అధికారులు వత్తాసు పలుకుతూ వదిలివేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విచ్చల విడిగా భారీ షెడ్లు, షెటర్ల తో పాటు అనుమతులు లేకుండానే ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నా అదికారులు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలుకు పొంతన లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనీ పలువురు ఆరొపిస్తున్నారు. గ్రామపంచాయితీలు మున్సిపాలిటీలో విలీనమైయినా ఇక్కడి పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనమని పలువురు బహిరంగగానే విమర్శిస్తున్నారు. చీర్యాల , అహ్మద్ గూడ , కీసర , దమ్మాయిగూడ , ప్రధాన రహదారికి పక్కనే భారీ షెడ్లు , కమర్షియల్ షట్టర్లు వెలుస్తున్నాయి. అక్రమమని అధికారులు కూల్చివేతలు చేపట్టినా యథేచ్ఛగా షెటర్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని అధికారులకే అక్రమార్కులు సవాలు విసురుతున్నారు. బండ్లగూడలో చేపడుతున్న షెటర్ల నిర్మాణాలను అధికారులు కూల్చివేసినా తమకేమి పట్టనట్లు షెటర్ల నిర్మాణాలు పూర్తిచేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ పరిధిలో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



### అక్రమ నిర్మాణాలకు అడ్డగా దమ్మాయిగూడ

విచ్చల విడిగా వెలుస్తోన్న కమర్షియల్ షెడ్లు... –అనుమతులు లేకుండా ఫామ్ హౌస్ నిర్మాణాలు..
నిబంధనలు ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలు,– చోద్యం చూస్తున్న అధికారులు...

తెలంగాణవీణలో వచ్చిన కథనం






కీసర బండ్లగూడ లో వెలుస్తున్న షట్టర్లు ..

తెలంగాణవీణ, కీసర

దమ్మాయి గూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా కొనసాగు తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విచ్చల విడిగా భారీ షెడ్లు, షెటర్ల తో పాటు అనుమతులు లేకుండానే ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నా అదికారులు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలుకు పొంతన లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కీసర మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీలు దమ్మాయి గూడ మున్సిపాలిటీలో విలీన మైయ్యాయి.అప్పటి కీసర గ్రామపంచాయతీ పరిధిలోని వన్నీగూఢ గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్న అదికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా చీర్యాల, అహ్మద్ గూడ, కీసర దమ్మాయిగూడ, ప్రధాన రహదారికి పక్కనే భారీ షెడ్లు షట్టర్లు విచ్చలవిడిగా వెలుస్తున్న అదికారులు చేసిచూడనట్లు వ్యవహారించడం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ పరిదిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణలపై తగిన చర్యలు చేపట్టాలని





కీసర వన్నెగూడలో వెలుస్తున్న ఫామ్ హౌస్ నిర్మాణాలు..



## విద్యుదాఘాతంతో నలుగురు మృతిపై సీఎం దిగ్భ్రాంతి..



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

తూర్పుగోదావరి జిల్లాలో విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ వీర్రాజు, నాగేంద్ర, మణికంఠ, కృష్ణ అనే నలుగురు మృతి చెందడంపై ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు సీఎం చంద్రబాబు..